
# ఊర్మిళాదేవి కల



ఊర్మిళాదేవికి ఇన్నాళ్ళకు మళ్ళీ గాఢనిద్రపట్టింది. 'నా భర్తకోసమేనా, నేను ఇంతగా ఏడుస్తున్నది?' అని ఒకసారి అనుకొని ఆశ్చర్యపడ్డది కూడాను.

సంతతధారగా దుఃఖించి దుఃఖించి, ఆ దుఃఖంతోనే తనకు తెలీకుండా నిద్రపోయింది ఊర్మిళాదేవి

తన తోడికోడలు సీతాదేవికి వచ్చినంత ప్రఖ్యాతి తనకు రాలేదని ఊర్మిళాదేవికి చింతలేదు. ఆ ప్రఖ్యాతికి సీతాదేవి అన్నివిధాలా తగిలినదే రామచంద్రమూర్తికి భార్య అవడంతో సీతాదేవికి ప్రఖ్యాతి వచ్చిందని, తనదగ్గర ఒకనాడంటే, ఆమె సులభంగానే మందలించింది. అటువంటి మాటలు ఇకముందు తనవద్ద అనవద్దన్నది. అటువంటి 'పుల్లలు' ఆమెకు నచ్చవు. కాని, రామచంద్రమూర్తి వనవాసం చెయ్యడానికి ఏర్పడ్డంత ప్రబలకారణం — అది ప్రబలమైనకారణమనేఅనుకున్నప్పటికీ — తన భర్తకు, అటువంటిది లేకుండానే, అతను తనను అన్యాయం చేసి, అన్నగారి వెంటబడటం మాత్రం, ఊర్మిళాదేవి క్షమించలేకపోయింది, భర్త నచ్చచెప్పేంతవరకూ.

పాపం, లక్ష్మణుడు, భార్యను ఊరడించటానికి శతవిధాలా ప్రయత్నించాడు. పద్నాలుగేళ్ళపాటు; అన్నగారితో కలిసి చేయబోయే వనవాసంకన్నా, భార్యను ఊరుకోపెట్టి నచ్చచెప్పటమే కష్టమైనపనిగాకూడా తోచింది అతనికి.

"పద్నాలుగేళ్ళు ఏపాటి? కన్ను మూసి తెరిస్తే గిర్రున కాలం తిరిగిపోదూ? అన్నాడు లక్ష్మణుడు, ఊర్మిళాదేవిని పొదివిపట్టుకొని.

ఊర్మిళాదేవి అంతకుముందే ఏడుపు ప్రారంభించింది.

పన్యాల

"మీకేం? చెబుతారు. పధ్నాలుగేళ్లు అంటే నాకు పధ్నాలుగు యుగాలు—ఎట్లా గడుస్తయి?" అన్నది ఊర్మిళాదేవి.

"అమ్మని చూడు ఎంత ధైర్యంగా ఉన్నదో!" అన్నాడు లక్ష్మణుడు ఏది మాట్లాడటానికీ చేతకాక.

నిజానికి అతనికికూడా గుండెలు పీచుపీచు మంటూనే ఉన్నాయి. ప్రియురాలిని విడిచిపెట్టి, ఇంతకాలం ఎట్లా ఉండగలను? అని కూడా అతను ఒకసారి అనుకున్నాడు. కాని, అన్నగారికి సేవచేయాలి. అదే తన కర్తవ్యం. కర్తవ్యనిర్వహణకై తను ఏనాడో అంకితం చేసుకున్నాడు.

"మీ అమ్మగారు ధైర్యంగా ఉండగలగడమూ, నేనట్లా ఉండలేక మీకోసం తపించి పోవటమూ ఒకటేనా? నన్నుకూడా మీవెంట రానివ్వండి," అన్నది ఊర్మిళాదేవి.

ఈ మాటలకు లక్ష్మణుడు కొద్దిగా నవ్వి, ఆమె కన్నీరు తుడిచాడు.

"ఇదిగో చూడు; నువ్వు బాధపడ లేవు; మా వెంట వదినగారు రావడమే చాలుబాలు. అన్నగారు అవిణ్ణి కనిపెట్టుకుంటే నేను వారిద్దరినీ కనిపెట్టుకొని ఉండాలి. నామాట విను. బెంగపెట్టుకోకు. మన ప్రేమే నీకు ఈ కొద్దికాలపు వియోగం భరించగలిగే నైతిక శక్తి నంతా ఇస్తుంది," అన్నాడు.

అనాడే, అన్నగారితోనూ, వదినగారితోనూ కలిసి లక్ష్మణుడు దీర్ఘవనవాసానికి ప్రయాణమయినాడు.

దండకారణ్యం ఇంకా చాలా దూరంలో ఉంది. రాత్రి ఒకచోట విశ్రాంతి తీసుకోటానికి ముగ్గురూ ఆగారు.

రామచంద్రమూర్తి, సీతాదేవీ బాగా అలసి ఉండటంచేత ఫలహారమయిన వెంటనే, నిద్రపోయినారు.

లక్ష్మణుడుకూడా అలసి ఉన్నాడు తనూ ఏవో ఇన్ని పళ్ళు తిన్నాడు. అన్నగారికీ వొదినగారికీ ఏటువంటి ప్రమాదమూ రాకుండా కాపాడాలన్న కోరికతో, లేచి పహారు చేయడం ప్రారంభించాడు. కాని, దేహం తూలిపోతున్నది. కళ్ళు మూతలు పడుతున్నవి.

ఆ చీకట్లో ఉన్నట్టుండి, గుప్పుమని బ్రహాండమైన వెలుగు వెలిగింది. మెరుపల్లే.

లక్ష్మణుడు ఆశ్చర్యంతో వెలుగులోకి తదేకంగా చూశాడు.

చూస్తూఉండగానే, ఆ వెలుగులో లక్ష్మణునికి ధగధగ మెరిసిపోతున్న ఒక స్త్రీ ప్రత్యక్షమయింది

లక్ష్మణుడు క్షణకాలం స్తబ్ధుడై "ఎవరు దేవీ నువు?" అన్నాడు

"నీకోసం నేనొక రూపాన్ని పొంద వలసి వచ్చింది నాయనా! నన్నెందుకిట్లా ప్రతిఘటిస్తావు?" అన్నదా స్త్రీమూర్తి.



లక్ష్మణుడు ఒకసారి కళ్ళు నులుము కొని, తూలుతున్న దేహాన్ని వశంలోకి తెచ్చుకొని. "నేనా ?" అన్నాడు.

"నేను నీ తల్లివంటిదాన్ని నాయనా! లోకాన్ని జోకొడతాను" అన్నదా స్త్రీమూర్తి

లక్ష్మణుడు చేతులు జోడించి నమస్కరిస్తూ, "నిద్రాదేవీ! నా పొరపాటు క్షమించు," అన్నాడు.

"ఇట్లారా నాయనా !" అంటూ నిద్రాదేవి చేతులు చాచింది.

"తల్లీ! నీ దివ్యదర్శనం నా ఊహకి అతీతం. ధన్యుణ్ణి. ఎట్లాగో దర్శనమిచ్చావు. నా కొక ఉపకారం చేసిపెట్టు. నీ ఉపకారాన్ని నేను పరంగా భావించుకుంటాను. పధ్నాలుగేళ్ళపాటు నా జోలికి రాకు. అన్నీ తెలిసినదానివి. నీకు నేను ప్రత్యేకంగా చెప్పవలసింది ఏదీలేదు. నాకోసం సంతతధారగా ఏడుస్తున్నది నా ప్రియురాలు ఊర్మిళ. ఈ పధ్నాలుగేళ్ళు నా బదులు ఆ పిల్లను జోకొట్టు, నీ జోలపాటతో. నీ పొత్తిళ్ళలో ఆ పిల్ల నన్ను తాత్కాలికంగా మరిచిపోయేటట్లు చెయ్యి. నేను తిరిగి వెళ్ళాక నీ పొత్తిళ్ళలోంచి నా ప్రియురాలిని తీసుకుంటాను," అన్నాడు లక్ష్మణుడు – నమస్కరిస్తూనే.

"నాయనా నీకు విజయం లభిస్తుంది. నీ ప్రియురాలు నీకోసం కలలు

కంటూ నిద్రపోతుందిలే," అంటూ నిద్రాదేవి మాయమైంది.

లక్ష్మణుడి సమక్షంలో మాయమైన నిద్రాదేవి, ఊర్మిళాదేవికి కనపడకుండా వచ్చి, ఆమెను తన పొత్తిళ్ళలోకి తీసుకున్నది.

అంతవరకూ తన గదిలోనే కూర్చొని ఒంటరిగా, నిద్రలేక, ఏకధారగా ఏడుస్తున్న ఊర్మిళాదేవి మనసులో, అనేక ఆలోచనలు కలుగుతున్నవి.

తన భర్త, తనను ఈవిధంగా చేసిన అన్యాయాన్ని, ఆమె మనసారా, భర్తతో చెప్పుకోలేకపోయింది. ఆమె నిప్పుడు ఊరడించేవారుకూడా కనుపించలేదు. ఆమెకు అనేక అనుమానాలు కలుగసాగినై. అనుమానాలలోనే ఏదో చెప్పడానికి భయమేసింది.

పద్నాలుగేళ్ళు; ఈ పద్నాలుగేళ్ళలో ఎన్నిమార్పులు జరుగకూడదు! తన భర్త తనను జ్ఞాపకముంచుకుంటాడా?

తన అనుమానాలకు ఒక స్పష్టమైన రూపం వచ్చేలోపునే నిద్రాదేవి జోలపాట పాడింది.

తనకు తెలీకుండానే ఊర్మిళాదేవి గాఢనిద్ర పోయింది.

ఆ గాఢనిద్రలోనే, ఎవరో తనను కలలో తట్టినట్టయింది.

ఊర్మిళాదేవి ఉలిక్కిపడి చప్పున లేచి కూర్చున్నది.

ఆమెకి లోకమంతా మారిపోయినట్టు కనిపించింది. ఏ నేడో కొత్తలోకంలో అవతరించినట్టు తోచింది.

* * *

ఊర్మిళకు తన జీవితమంతా అంధకారమయమయినట్టు తోచసాగింది. రాత్రి ఒంటిగంట కొట్టడం ఆమె విన్నది. ఎంత ప్రయత్నించినా నిద్ర రాలేదు.


రాజు — తన కొడుకు — వాడికిప్పుడు మూడోయేడు. ఒకసారి ఉలిక్కిపడి, తిరిగి నిద్రపోతున్నాడు. పసితనంలో ఎంత అమాయకంగా వాడిలాగ తనకు నిద్రపట్టగలదా? వాడిముఖం చూస్తున్న కొద్దీ, ఆమెకు దుఃఖం ముంచెత్తుకు వస్తున్నది.

ఈ నాలుగేళ్ళలో తన జీవితం ఎంత చిత్రంగా మారిపోయింది;

అయిదేళ్ళకిందట, ఊర్మిళా లక్ష్మణరావూ పరస్పరం గాఢంగా ప్రేమించుకొని పెళ్ళి చేసుకున్నారు.

వీరిద్దరిప్రేమ గురించీ తెలిసినవారు, పెళ్ళినాడు ఆదర్శదంపతులనికూడా దీవించారు. ఒక్కొక్క దీవనబలం ఈ విధంగా పరిణమిస్తుందని కాబోలు

లక్ష్మణరావుకి తల్లీ తండ్రీ చిన్నప్పుడే పోయినారు. రామచంద్రంగారే తమ్ముడికి పెళ్ళి చేశాడు. అప్పటికే లాయరు ప్రాక్టీసు ప్రారంభించి, తృణమో పణమో ఆర్జించి తండ్రి చేసిపోయిన




అప్పులు తీరుస్తున్నాడు. ఉన్న కాస్తబాకీ లేదనిపించుకోకుండా. ఆదృష్టవశాత్తం గానే, తమ్ముడికి ఈ పెళ్ళి చేశాననిపించుకున్నాడు

తమ్ముడిచేతకూడా 'లా' చదివిస్తే తనకు చేదోడు వాదోడుగా ఉంటాడనీ, వేన్నీళ్ళకు చన్నీళ్లు తోడవుతాయనీ, ఈ జీవితంలో ఆటే లోపాలు లేకుండా చేసుకొని, కాలం వెళ్ళబుచ్చుదామనీ రామచంద్రంగారు కలలు కన్నారు. రామచంద్రంగారి కూతురు — పద్మకు ఇప్పుడు పదోయేడు. ఆ పిల్లను పెద్ద చదువులో ప్రవేశ పెట్టాలి.

రామచంద్రంగారి అభిప్రాయాలు మొదట్లోనే గ్రహించి ఊర్మిళ, ఎంతో ఆనందించింది. తన జీవితం సుఖప్రదమవుతుందనే ఆశించింది. రామచంద్రంగారి భార్య — జానకమ్మ — తన్ను పువ్వుల్లో పెట్టింది. ఇక పద్మ, తనను విడిచి క్షణమైనా ఉండేదికాదు. పిన్ని అంటే ప్రాణమిచ్చేది. ఇంకేంకావాలి తనకు ?

పెళ్ళి కాకముందు లక్ష్మణరావుతో తనకు స్నేహం కలియటానికి కారకుడు ముఖ్యంగా — గోపి — తన అన్న.

గోపితో కలిసి లక్ష్మణరావు తరుచు వస్తూపోతూ ఉండటం మూలంగానే, అతనితో తనకు స్నేహం కలిసింది.

ఉభయులూ ఒకరికి తెలీకుండా ఒకరు,

ఒకరితో, ఒకరు చెప్పుకోకుండా ప్రేమించుకున్నారు.

ఊర్మిళ కానాటి రోజులన్నీ ఇప్పుడు – ఈ అర్ధరాత్రి జ్ఞాపకమొస్తే దేహం గగుర్పొడుస్తున్నది.

ఆరునెలల తర్వాత, తమ ఇరువురి బాధ గమనించి, వారికి కొంత ఏకాంత స్థలం కల్పించి వారి ప్రేమ బయటపెట్టుకోడానికి గోపీ కారకుడైనాడు.

ఆనాడు ముగ్గురూ సినిమాకి వెళ్ళారు. గోపీ బాక్సులో సీటు పుచ్చుకున్నాకూడా గోపీ ఆలోచన యేమిటో తనకు ముందుగా తెలిసి రాలేదు.

ఆట సగంలో, 'నే ఇప్పుడే వస్తా' నని గోపీ బయటకు వెళ్ళినా తనకు అదే ఆలోచన పోలేదు.

కాని, అటువంటి సమయంకోసం ఎదురుచూస్తున్నవాడల్లే, అప్పారావు ఆ చీకట్లో, మెల్లిగా తన చేతిని తీసుకున్నాడు.

ఆ సంఘటన తలచుకుంటే ఇప్పటికీ ఊర్మిళకు గగుర్పాటు కలుగుతున్నది.

ఆమె అప్పారావుకి ఎటువంటి అభ్యంతరమూ చెప్పలేదు.

హృదయాలు విప్పుకొని ఇద్దరూ ఎన్ని మాట్లాడుకోవాలో అన్నీ మాట్లాడుకున్నారు.

అయితే, ఈ ప్రేమకథ ఎన్నాళ్ళో దాగలేదు. అది బయటపడిన మొదట్లో ఊర్మిళ తల్లిదండ్రులిద్దరూ, ముఖ్యంగా తండ్రి – అగ్నిహోత్రావధాన్లు అయిపోయిన మాట వాస్తవమే.

అగ్నిహోత్రావధాన్లుగారు దీన్ని ఒక అపవాదుగా భావించారు. కాని, వారి కోపతాపాలు ఉపశమింపచేసి వాళ్ళని ఒక దారిలోకి తీసుకువచ్చారు, అటు జానకమ్మగారూ, ఇటు గోపీని.

"మీ పిల్లని మా తమ్ముడికివ్వండి" అంటూ, రామచంద్రంగారు స్వయంగా వచ్చి కోరిలేనేగాని, ఇది అపవాదు కాదనీ, మూర్ఖపుపిల్లల వ్యవహారం కాదనీ నమ్మకం కుదరలేదు ఊర్మిళ తండ్రికి.

పెళ్ళి తనకు నచ్చిన పద్ధతిలోనే జరిగింది. భర్తా, అన్నకూడా సీనియరు ఉద్యోగాల్లో చేరారు. ఒక సంవత్సరకాలం గిర్రున తిరిగింది.

ఆ సంవత్సరకాలమూ తనూ, తను కోరి చేసుకున్న భర్తా స్వర్గసుఖం అనుభవించసాగారు. మళ్ళీ సంవత్సరానికి తనకి రాజు – తన కొడుకు ముద్దుపేరది – కలగడంతో తన చదువు సాగలేదు. తనదే కాదు; అటు తన భర్త చదువూ, అన్న చదువుకూడా హఠాత్తుగా ఆగిపోయినై.

అప్పారావూ, గోపీ, ఇద్దరూ కలిసి తలపెట్టిన పని తను ఆమోదించినదీ లేనిదీ వేరే విషయం. అయితే తనదూ తన రాజుకీ, తమ తల్లికీ తండ్రికీ

కూడా ఇంత అన్యాయం జరుగుతుందని ఊర్మిళ ఊహించలేదు.

ఆ వేళ పార్కులో జరిగే మీటింగులో నేను మాట్లాడబోతున్నాం. నువ్వు వస్తావా?" అన్నాడు లక్ష్మణరావు.

"ఏ మీటింగు?" అన్నది తను.

"చెప్పాగా! మా యూనియను తరపున ఒక మీటింగు జరగబోతున్నది." అన్నాడు భర్త.

"మిహా, అన్నయ్యానా?" అన్నది ఊర్మిళ. ఆమెకంతా అర్థమయింది. అంతకుముందు, కొన్నాళ్ళుగా లక్ష్మణరావు తనకు సామ్యవాద సిద్ధాంతాలు బోధిస్తూ వచ్చాడు. అన్నయ్యకూడా వచ్చి పుస్తకాలు చదివేవాడు; ముగ్గురూ చర్చించేవాళ్ళు. ఈ వ్యవస్థలో మార్పులు రావాలనీ, అందరికీ సమానత్వం ఉండాలనీ, కులభేదాలు పోవాలనీ అన్నయ్యా, భర్తా చర్చించేవాళ్ళు. వాటిని తను ఆమోదించక పోలేదు

ఆనాడు లక్ష్మణరావు పార్కులో ఉపన్యసిస్తున్నట్లు లక్ష్మణరావు ఉపన్యాస వేదిక ఎక్కిన తర్వాతనే రామచంద్రం గారికి తెలిసింది.

ఆయన హడావిడిగా పార్కుకి పరుగెత్తేసరికి సభంతా అల్లకల్లోలంగా ఉంది.

అంతకుముందే, పోలీసులు వచ్చి, ఉపన్యసిస్తున్న తన తమ్ముణ్ణి తీసుకు పోయినారని, రామచంద్రంగారు తెలుసుకొని, ఖ్రాంతయారు.

ఆ మీటింగుని, అందాకను గోపీ కనిపించాడు.

ఇంటికి వెడుతూగానే, గోపీ జరిగింది యావత్తూ చెప్పాడు.

ఎవరు మాట్లాడితే వారిని అరెస్టు చేస్తామన్నారట పోలీసులు. గోపీ వేదిక ఎక్కబోతూ ఉండగా, వారించి, లక్ష్మణరావు మాట్లాడబోయినాడట. రెండు నిముషాలన్నా కాకముందే పోలీసులు దించేశారట.

మున్నాడు తమ్ముణ్ణి జామీనుమీద విడిపించుకొని రామచంద్రంగారే స్వయంగా ఆయన్ని ఇంటికి తీసుకొచ్చే వరకూ, ఊర్మిళ నోట మాటరాలేదు.

రామచంద్రంగారు తమ్ముడితో ఎటువంటి ప్రస్తావనా చేయలేదు

"కొంచెం జాగ్రత్తగా ఉండు," అని మాత్రం అన్నాడు

తనకుమాత్రం భర్తను చూడగానే ముచ్చెమటలు పోసినై. అపరిమితమైన భయం వేసింది. గోపకూడా అక్కడే ఉన్నాడు.

"ఎందుకిలాంటి పని చేశారు?" అన్నది తను ఏడ్చి పోతూ.

"ఏం చేశాం?" అన్నాడు లక్ష్మణరావు.

ఆ క్షణం నుంచే తను భర్తలో

కలుపుతున్న మోహన్ని లక్ష్మి కనిపెట్ట సాగింది.

లక్ష్మణరావు స్వయంగా తనచదువుకి స్వస్తి చెప్పా లనుకోలేదు. కాని, ప్రిన్సిపాలు బాసిన్వలేను రామచంద్రంగారి పలుకుబడికూడా ఏమీ పనికిరాలేదు.

తన భర్తమూలాన్ని గోపంకూడా ఆయి తల్లి దండ్రులకు కోపం తెప్పించాడు. "దాని ప్రాతుకుడిస్తా పాడుచేశావుగా: నువుకూడా పోయి వాళతో జెయిలులో కూర్చో, నాయింట్లో అడుగుపెట్టకు," అనేశాడు తండ్రి కోపంతో.

ఇదంతా జరిగి రెండేళ్లు కావస్తున్నది అప్పటికి రాజూ — ఏడాది పసికందు.

చదువు మానుకోవలసిన తనభర్తా మానివేసిన అన్నయ్యా ఇంటిపట్టున ఉండటంలేదు. లక్ష్మణరావు జెయిల్లో పడకుండా పట్టుచెల్లించి రామచంద్రం గారు గండం తప్పించారు.

రామచంద్రంగారు లక్ష్మి దీమీద పెట్టుకున్న ఆశలు ఈ విధంగా ఫలించినై.

ఒకరిమీద ఇట్లా ఆధారపడకుండా స్వతంత్రంగా భర్తతో కలిసి జీవించా లనుకున్న తనకోరికలు బుగ్గిఅయినై.

"మీ రిట్లాంటి పనులు చేస్తూఉంటే నా గతేంకాను?" అన్నది ఒకనాడు.

"ఏంటి? నే నెవరికీ అన్యాయం చేయడంలేదే!" అన్నాడు లక్ష్మణరావు.

"ఎవరినో చేస్తున్నారని అన్నానా? నాగతి ఏం కాను అన్నాను. స్వతంత్రంగా ఉండాలని మీకుమాత్రం లేదా?" అన్నది ఊర్మిళ.

"ఇది నీకు అన్యాయమనుకుంటే నువు చాలా పొరపడుతున్నావు ఊర్మిళా! ఎటువంటి కష్టానికీ గురికాకుండా సునాయాసంగా అంటూ ఏదీ సాధించలేం. ఇవేళ నేను చేస్తున్న వాటి ఫలితం ఇవేళే ఎట్లా కనిపిస్తాయి? నాబోటివాళ్లు ఇంకా కొన్నాళ్లపాటు నడుం కడితే, ఇంకో పాతికేళ్ళ తర్వాత మనదేశంలో కలగ బోయే అద్భుతమైన మార్పుకి ఈనాడు కేవలం పునాది మాత్రమే ఏర్పడుతుంది. ఇక మనం స్వతంత్రంగా బతకడం మాటా? నా కటువంటి ఆలోచన ఏదీ లేదని నీకు ఎందుకు అనుమానం కలిగింది?" అన్నాడు, లక్ష్మణరావు కొంత ఉద్రేకంతో.

"మీ విశ్వాసాలకు నే నేమీ అడ్డు చెప్పను కాని, వాటిని ఆచరణలో పెట్ట డానికి తగిన సమయం కాదు. మీ అన్న గారు చూడండి: ఆయన మీమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నారు! మీ రిట్లా అడుగడుక్కీ జెయిలులో పోయికూచుంటే నే నేమవ్వాలి? ఈ రాజూ గతేమిటి? ఈ విషయాలు ఎప్పుడైనా ఆలోచించారా?" అన్నది ఊర్మిళ ముంచుకొస్తున్న దుఃఖంతో, కాళ్ళమీదపడి.

"ను వ్వీవిధంగా మాట్లాడేకన్నా, మాతోపాటు నువ్వూ నడుం కడితే ఎంత సంతోషిస్తాను?" అన్నాడు లక్ష్మణరావు.



ఊర్మిళ సమాధాన మివ్వలేదు.

అంతలో గోపీ వచ్చి, హడావిడిగా లక్ష్మణరావుని తీసుకుపోవడంతో ఆనాటి చర్చకూడా పూర్తి సాగలేదు. పద్మ గదిలో ప్రవేశించి, పిన్ని ఏడుస్తూ ఉండటం గమనించి రాజును ఎత్తుకున్నది.

"అట్లా ఏడువకు పిన్నీ!" అన్నది పద్మ, తన తల నిమురుతూ.

ఊర్మిళకు దుఃఖం ఆగలేదు. పిల్లవాణ్ణి చంకతీసుకొనే పద్మకూడా, ఆగలేక కళ్ళు తుడుచుకొన్నది.

ఇది జరిగిన వారంరోజుల లోపునే లక్ష్మణరావు విషయంలో గొప్ప సంఘ

టన జరిగింది. ఈ సంఘటనలో నిజాలు ఎట్లా ఉన్నా, అది ఒక దొమ్మి కేసుగా ... ఆ దొమ్మిలో లక్ష్మణరావు స్వయంగా పాల్గొన్నట్లు ఆధారం లేదని ఊర్మిళకు తెలుసు. అయినా లక్ష్మణ రావునికూడా అరెస్టు చేసి తీసుకు పోయారు. గోపీ జాడ లేదు.

ఆ దొమ్మిలో ఎవరో ఒకరిద్దరు మరణించటం కూడా తటస్థించింది. లక్ష్మణరావుని జామీనుమీద విడిపించు కోటానికి, రామచంద్రం రు చేసిన ప్రయత్నాలు వ్యర్థమయినై.

"ను విట్లా బెంగపెట్టుకొని, సరిగా భోజనం కూడా చేయకుంటే ఎలాగ తల్లీ;" అన్నది జానకమ్మగారు. తన తో దికోరలును.

అప ... తో, తనలో ...దివరకే గూడు ట్టిన దుఃఖం కట్టలు తె ... పైకి పొంగివచ్చింది.

"వారినే ...యంగా పోయి కేసులో వాదించమంటాను. నేను చెప్పే ... మేమిటి తమ్ముడిని వదిలేస్తారా? వారే చెప్పారు. అతను తప్పక ఇంటికి తిరిగి వస్తాడనే నా దె ...ం." అన్నది జానకమ్మగారు.

జానకమ్మగారి ... డిం . ఊర్మిళ దుఃఖాన్ని పెద్ద ... దే ... ని తగ్గి చ లేదు ఊర్మిళదుఃఖం చూ ... లే పద్మ కూడ ట ... పెట ... ది

రామచంద్రంగారు, పాపం ఎంత కష్టపడ్డారు; ఇంకా పడుతున్నారు; ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో; పర్యవసానం ఏమవుతుందో!

ఈ ఆలోచనలతోనే, గత నా ... ళ్ళ జీవితపు జ్ఞాపకాలతో ... ఊర్మిళ అర్ధరాత్రి రెండుగంటలు కొట్టడం విన్నది.

రాజు ఒకసారి కదిలిన టయింది కళ్ళు తుడుచుకొని ఊర్మిళ వాడిని జోకొట్టింది

రామచంద్రంగారు తమ్ముడి కేసు మీద ... ఉండగంవల్ల ఇంట్లో అనూ జానకమ్మగారూ, ... ఈ పసికూనా తప్ప మరెవరూలేరు జానకమ్మగారూ, పద్మా గాఢనిద్రలోనే ఉన్నారు ఆరాత్రి తనకొక ... తెకే పద్రాదేవి దూరమయింది. ఈ స్థితిలో ని... ఎట్లా వస్తుంది?


మర్నాడే రామచం ...గారు ఊరి నుంచి రావాలి. ఎటువంటి వార్త తీసుకు ...దో ...న్నారో? తన భర్తకూడా వెంట వస్తాడా? వచ్చే ఆశమాత్రం ఊర్మిళకు కనిపించటం లేదు.

మ ...డు ... ఊహించినట్టుగానే, తన ... లేకుండానే, రామ ...ద్రంగారు ... ...రు.

ఆయ ... వె టనే ఎ...రినీ ...లకరించ లేదు

ఆ ... ... స్థిమితపడ్డటు ... వి ... జాన ... ... దే ... స్తా ... వ న తె ...

"ఏమయింది;" అన్నది.




"చూశావు కావూ! ఒక్కణ్ణీ వచ్చాను!" అన్నాడు రామచంద్రంగారు.

పక్క గదిలోనుంచి ఊర్మిళ ఆదుర్దాగా వీరి సంభాషణ వింటున్నది. రామచంద్రంగారి సమక్షానికి రావడానికి ఊర్మిళకు భయం వేసింది.

"వాడిప్పట్లో మరి ఇంటికి వచ్చే ఆశ లేదు," అన్నారు రామచంద్రంగారు.

"ఎన్నాళ్ళవరకూ?" అన్నది జానకమ్మగారు. ఊర్మిళ గుండె దడ ఎక్కువయింది. పద్మకూడా తన పక్కనే ఉన్నదిగాని, తండ్రిదగ్గరకు పోలేదు. ఊర్మిళస్థితి యావత్తూ అర్థం చేసుకొనగలిగిన ఆ పిల్ల పిన్నిని క్షణంకూడా ఒంటరిగా విడిచిపెట్టటంలేదు.

"ఎన్నేళ్ళను; ఎన్నాళ్ళో అవుతే ఇంకేం? హత్యను వాడు ప్రోత్సహించినట్లు కేసు ఋజువుచేశారు. పాపం పుణ్యం భగవంతుని కెరుక. శిక్షాకాలం కొన్నియేళ్ళకు తగ్గించటం కన్నా నా ప్రయోజకత్వం ఎక్కువ పనికిరాలేదు." అన్నారు రామచంద్రంగారు.

"ఎన్నేళ్ళు?" అన్నది జానకమ్మగారు ఆదుర్దాగా.

"ఏడు!"

"మరి గోపీ?"

"ఆతని జాడ పోలీసులకే అంతుబట్టలేదు!"

ఊర్మిళకు గుండె ఆగినంత పని జరిగింది. ఇటువంటిది జరుగుతుందని ముందే ఊహించుకొని, జానకమ్మగారు ఆదుర్దాగా పరుగెత్తేలోపున పద్మ -

"అమ్మ ! అమ్మ ! రావే. పిన్ని పడిపోయింది !" అంటూ కేక వేసింది. జానకమ్మగారు పక్కింటి పడిపోయిన ఊర్మిళను లేవనెత్తి తనవొళ్ళో తల పెట్టుకొన్నది.

"ఏమయింది ? ఏమయింది ?" అంటూ రామచంద్రరావుగారు పరుగెత్తుకొచ్చారు.

"పద్మా ! వెంటనే నీళ్ళు తీసుకురా !" అన్నది జానకమ్మగారు.

* * *

ఊర్మిళాదేవి కేక అంతఃపురంలో ఎవరికీ వినిపించలేదు. ఆమె ఒకసారి పక్కకు దొర్లింది; నిద్దర్లోనే ఏదో మాట్లాడబోయింది. పెదవులు కదిలాయి; మాటమాత్రం పైకి రాలేదు.

ఊర్మిళాదేవి, మెల్లగా కళ్ళు తెరిచింది.

ఎదురుగా కనపడ్డ వ్యక్తిని చప్పున పోల్చుకోలేకపోయింది.

"అంత కేక పెట్టావేం ఊర్మిళా ?" అన్నాడు లక్ష్మణుడు.

ఊర్మిళాదేవికి పూర్తిగా స్పృహ వచ్చినట్లయింది. ఆమె పూర్తిగా కళ్ళు విప్పి చూడగా లక్ష్మణుడి వొడిలో తల పెట్టుకొనిఉన్నది.

"అబ్బ ! వొచ్చారా ! ఎన్నాళ్ళకు !" అంటూ ఊర్మిళాదేవి భర్త మెడపైన చేతులు వేసి చుట్టింది.

"కలగంటున్నావా !" అన్నాడు లక్ష్మణుడు చిరునవ్వు నవ్వుతూ.

"ఏం కలండీ ! పీడకల ! ఏమిటో, అంతా కొత్తగా ఉంది కల" అన్నది ఊర్మిళాదేవి కళ్ళు నులుముకుంటూ.

"నాకు తెలుసు ఊర్మిళా ! నువు కల గంటున్నావని ! నీ కలకూడా యేమిటో తెలుసు ! అందర్నీ కొత్త కొత్త రూపాలలో కలగన్నావు. అంతేనా !" అన్నాడు లక్ష్మణుడు.

"అబ్బ ! ఎదేం కలో ! ఏం దుర్భరమైన జీవితమండీ అంది !'

"భయమెందుకూ ! అటువంటి జీవితం ఇంకా కొన్ని యుగాలకు గాని రాదు. అప్పుడుకూడా నువూ నేనూ భార్యాభర్తలమే కదూ !" అన్నాడు లక్ష్మణుడు ఆమెను దగ్గరగా తీసుకొని.

"అంతేకాదు. అప్పుడుకూడా మీరు నన్ను వొంటరిగా వొదిలేసి ఎక్కడికో పోయినట్టూ, కొన్ని యేళ్ళవరకూ రానట్టూ కలగన్నాను. ఏం చిత్రం," అన్నది ఊర్మిళాదేవి ఆశ్చర్యపడుతూ.

లక్ష్మణుడు ఊర్మిళ అమాయకత్వానికి నవ్వాడు.